క్లుప్తంగా

సమాజ అభివృద్ధికి శిక్షకులు అవసరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్: దేశానికి నాయకులు ఎంత అవసరమో, అంతకు మించి సమాజ అభివృద్ధికి శిక్షకులు ఎంతో అవసరమని జేసీఐ ఇండియా ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు జరుగనున్న జేసీఐ ఇండియా జోన్ –26 స్పీచ్ క్రాఫ్ట్ 2024ను కార్యక్రమాన్ని శుక్రవారం ఓ ప్రవేటు హోటల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జోన్ అధ్యక్షుడు కె.కృష్ణ భాస్కర్, జీఎల్.మనోహర్, జాతీయ శిక్షకులు జయలక్ష్మి,అనంత కల్యాణి, కేవీఎస్.కార్తీక్, డాక్టర్ లావణ్య, ఎస్.లలిత, మన్విత్, కె.శ్రీదేవి, పురుషోత్తం, టీవీ.చైతన్య, తేజ్, మనోజ విష్ణు, డాక్టర్ పి.నీరజ, డాక్టర్ ఎస్.హరిత పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లలో మెరుగైన సౌకర్యాలు

తిరుపతి అర్బన్: వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో జిల్లాలోని అన్ని బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలను కల్పించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఆర్‌ఓ ప్లాంట్ వాటర్‌ను అందరికి అందిస్తున్నట్లు వెల్లడించారు. బస్టాండ్‌లో మరమ్మతుల్లో ఉన్న ఫ్యాన్‌లు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.అంతేకాకుండా సీసీ కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. వేసవి నేపథ్యంలో భక్తుల తాకిడి పెరుగుతున్న తరుణంలో చోరీలకు చెక్ పెట్టడం కోసం పటిష్టమైన నిఘా ఉంచామని వెల్లడించారు.

అభివృద్ధి కోసం అభినయ్‌ని గెలిపిద్దాం



12వ వార్డులో ఎన్నికల ప్రచారం

తిరుపతి కల్చరల్: ఆధ్యాత్మిక తిరుపతి నగర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌ని గెలిపించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్‌కే.బాబు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం 12వ వార్డులోని నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రజల కోసం పరితపించే నాయకుడు అభినయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు పార్టీ అధ్యక్షుడు మట్లూరు హరినాథరెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కె. అమరనాథ్‌రెడ్డి,శివారాయల్, కిరణ్ రాయల్, రాము రాయల్, మోహన్, నాగరాజు, ఎస్‌కే.జానీ, మహమ్మద్, అబ్దుల్, చరణ్‌బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గోల్డెన్ ప్లాజా, వేదం మొబైల్స్ వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న అతిథులు, సిబ్బంది

తిరుపతి కల్చరల్: తిలక్ రోడ్డు సెంట్రల్ పార్క్‌లోని గోల్డెన్ ప్లాజా, వేదం మొబైల్స్ షోరూం 24వ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదం మొబైల్స్ అధినేత ఆముదాల ప్రభాకర్, ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మీరా సాహెబ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తమని ఆదరిస్తున్న వినియోగదారులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వినియోగదారులకు బహుమతులు అందజేశారు. వేదం మొబైల్స్‌లో మంచి సర్వీస్‌తోపాటు ప్రత్యేకమైన మోడల్స్ ఆఫర్లు, నో కాస్ట్ ఈఎంఐతో అందుబాటు ధరలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీరా సాహెబ్ మాట్లాడుతూ మన వేదం మొబైల్స్ 24వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని, షోరూం అధినేత, సిబ్బందిని అభినందించారు.ఇలాంటి వార్షికోత్సవ వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణపై రామీ అకాడమీ విద్యార్థుల ర్యాలీ

తిరుపతి కల్చరల్: కరకంబాడి రోడ్డులోని రామీ అకాడమీ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగర వీధులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రామీ అకాడమీ గెస్ట్‌లైన్ అకౌంట్స్ మేనేజర్ భానుప్రకాష్, జనరల్ మేనేజర్ వంశీ కిరణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈవారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక తిరుపతి నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

- అభివృద్ధిలో..తిరుపతిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ప్రతి కుటుంబానికి మంచి చేస్తా...
- యువతకు ఉద్యోగ అవకాశాలు అందిస్తా
- పేదలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తా
- అభివృద్ధే లక్ష్యంగా ఐదేళ్లు అడుగులు



అభివాదం చేస్తున్న అభినయ్





ఎన్నికల ప్రచారంలో అభినయ్‌కి హారతులు పడుతున్న మహిళలు, తిరుపతి 29, 30వ డివిజన్లలో జనవాహిని నడుమ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్

తిరుపతి మంగళం: మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి... అభివృద్ధిలో తిరుపతి నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. శుక్రవారం తిరుపతి నగరంలోని 29, 30 డివిజన్లలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కల్పనయాదవ్, ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో భూమన అభినయ్ వేలాదిమందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా స్థానిక ప్రజలు, మహిళలు ఆయనకు కర్పూర హారతులు పట్టి నీరాజనం పలికారు. అంతేకాకుండా పార్టీ అభిమానులు అభినయ్‌తో సెల్ఫీలు దిగడానికి ఆసక్తి చూపారు. జై జగన్... జై అభినయ్ అంటూ నినాదాలతో మార్మోగింది. 'మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం కల్పించాలి' అంటూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రికీ సాధ్యంకాని విధంగా సంక్షేమ పథకాలను అందించి ఇతర రాష్ట్రాలకే మార్గదర్శకంగా ఏపీని తీర్చిదిద్దారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కొనియాడారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడు జగనన్నగా పేర్కొన్నారు. పది కాలాలపాటు చెప్పుకునేలా తిరుపతిని అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నామనని చెప్పారు. ప్రతి పేదోడికి మంచి చేస్తానని...తమపై నమ్మకంతో అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రమైన తిరుపతిలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని చెప్పారు. తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తామని పేర్కొన్నారు. రెండేళ్లల్లోనే 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. ప్రధానంగా 22ఎ రద్దుతో వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపామని సగర్వంగా చెప్పారు. అంతేకాకుండా తన తండ్రి స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా టీటీడీ ఉద్యోగులకు దశాబ్దాల కాలంగా ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించారన్నారు. టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు పెంచితే వాటిపైనా టీడీపీ, జనసేన కూటమి వక్రీకరించి మాట్లాడడం ఎంతో బాధాకరమన్నారు. తమ కుటుంబంపై విమర్శలు, ఆరోపణలు చేసి బురదజల్లడం తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేస్తారో చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థికి తిరుపతిలో ముందుగా ప్రజల సమస్యలేమిటో తెలుసుకోవాలని సూచించారు. తిరుపతిలోనే పుట్టి పెరిగిన మీ బిడ్డగా ప్రతి సందులు గొందుల్లోని సమస్యలు తెలుసునని, వాటికి పరిష్కారం చూపుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఇమ్రాన్ బాషా, ఊటుకుంట మోహన్, వేణు, కొల్లు రఘురామిరెడ్డి, శ్రీనివాస్, రవీంద్రనాథ్‌రెడ్డి, షర్మిలా, కన్నయ్య, లోకేష్, మోహన్‌కృష్ణ, సుదీర్‌రెడ్డి, రఫీ, మురళీయాదవ్, కోదండ, చాంద్‌బాషా, మోహన్, లక్ష్మీకాంతమ్మ, షౌకత్‌తోపాటు పలువురు స్థానికులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మా కుటుంబమంతా ప్రజాసేవకే అంకితం



34వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్ సతీమణి మోనీష



44వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తల్లి భూమన రేవతి

- నా బిడ్డను మీ ఇంటి బిడ్డగా ఆదరించండి
- మా వారు ప్రజల వారు.. ఆశీర్వదించండి
- తనయుడి గెలుపు కోసం తల్లి.. భర్త గెలుపు కోసం భార్య విస్తృత ప్రచారం

తిరుపతి మంగళం: తిరుపతి నగర ప్రజల సంక్షేమం , అభివృద్ధే లక్ష్యంగా మా కుటుంబమంతా ప్రజాసేవకే అంకితమయ్యామని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సతీమణి భూమన రేవతి తెలిపారు. తిరుపతి 34, 44వ డివిజన్లలో శుక్రవారం వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం ఆయన తల్లి భూమన రేవతి, భర్త గెలుపు కోసం భూమన అభినయ్ సతీమణి భూమన మోనీష విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో వారు ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న తన బిడ్డను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని భూమన రేవతి ఓటర్లను అభ్యర్థించారు. అభినయ్‌ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాడన్నారు. అనంతరం భూమన మోనీష ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ అభినయ్ తిరుపతి నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు. మీలో ఒక్కడిగా ఉండే తన భర్త అభినయ్‌ని ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. శ్రావణి మునిరామిరెడ్డి, వరికుంట్ల నారాయణ, పోలిరెడ్డి నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, రాఘవులునాయుడు, యోగాంజనేయులు, నాదముని పాల్గొన్నారు.

వైఫై డీఎక్స్ ఆవిష్కరణ



వైఫై డీఎక్స్ ఆవిష్కరణలో పాల్గొన్న మహిళా వర్సిటీ వీసీ డి.భారతి

తిరుపతి సిటీ: థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ఏషియన్ పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉమెన్ ఐసీటీ ఫ్రాంటియర్ ఇన్షియేటివ్ (వైఫై–డీఎక్స్) కార్యక్రమ ప్రారంభోత్సవంలో తిరుపతి మహిళా వర్సిటీ వీసీ డి.భారతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సాధికారతపై అంతర్జాతీయ సంస్థలకు చెందిన నిపుణులు, కన్సల్టెంట్లు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో ప్రధానంగా డిజిటల్ మార్కెటింగ్, ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్, రన్నింగ్ ఎంటర్‌ప్రైజెస్‌లో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా బ్యాంకాక్ ప్రతినిధులతో కలసి వీసీ భారతి, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ పి.విజయలక్ష్మి వైఫై డీఎక్స్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే మహిళాభ్యున్నతి

- జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకుంటాం
- టీడీపీ నుంచి భారీ సంఖ్యలో మహిళలు చేరిక



మహిళలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే మహిళా సంక్షేమం, అభ్యున్నతి లభించిందని టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన మహిళలు తెలిపారు. తిరుపతి నెహ్రూనగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో 30వ వార్డుకు చెందిన టీడీపీ మహిళా నాయకులు లక్ష్మీదేవి, జ్యోత్స్న, లక్ష్మి, ఉష, సరస్వతమ్మ వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి అభినయ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న అధికారంలో ఉంటేనే మహిళలు మహారాణులుగా జీవించగలరని వారు తెలిపారు. చంద్రబాబు పాలనలో మహిళలను కూలీలుగా మార్చారని, జగనన్న పాలనలో మహిళలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారన్నారు. జగనన్న వంటి గొప్ప నాయకుడినే తిరిగి సీఎంగా గెలిపించుకుంటామని చెప్పారు. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కల్పనాయాదవ్, ఆదిలక్ష్మి, ఇమ్రాన్ బాషా పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజా చైతన్య సమావేశం

తిరుపతి కల్చరల్: తాగుబోతుతనం ఒక ప్రాణాంతక వ్యసనంగా మారి కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో మద్యపాన సమస్యకు పరిష్కార మార్గం చూపుతూ ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజులపాటు ప్రజా చైతన్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్కహాలిక్స్ ఎనానిమస్ సంస్థ నిర్వాహకుడు శివరాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో 27వ తేదీ శనివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే 28న ఆదివారం ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన కార్యక్రమంతోపాటు సంస్థ 12వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యపాన సమస్యతో బాధపడుతున్న వారు, వారి కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మాకొద్దు బాబోయ్ ఈ దౌర్జన్యాలు



తిరుచానూరులో కొవ్వొత్తుల నిరసన ర్యాలీకి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మద్దతు

- ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రశాంతత కావాలి
- గళమెత్తిన చంద్రగిరి ప్రజానీకం

తిరుపతి రూరల్: నిత్యం వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో...ఆధ్యాత్మికత, ప్రశాంత వాతావరణంతో నిండి ఉండే చారిత్రక చంద్రగిరిలో చిత్తూరు రౌడీయిజం, దౌర్జన్యాలు మాకు వద్దు బాబోయ్... అంటూ చంద్రగిరి ప్రజానీకం నినదించింది. చిత్తూరు రౌడీ సంస్కృతి, దాడులు, దౌర్జన్యాలు వద్దు.. ప్రశాంత ఆధ్యాత్మిక క్షేత్రం చంద్రగిరి ముద్దు అంటూ గళమెత్తారు. చంద్రగిరి నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న చిత్తూరు రౌడీ సంస్కృతి, దాడులకు నిరసనగా శుక్రవారం సాయంత్రం తిరుచానూరులో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా భారీగా ప్రజలు తరలివచ్చారు. తిరుచానూరు బైపాస్ సర్కిల్ నుంచి వేలాది మంది కొవ్వొత్తులను చేత పట్టుకుని ఘంటసాల విగ్రహం వరకు ఈ ర్యాలీ చేశారు. చిత్తూరు నుంచి దిగుమతి చేసుకున్న కిరాయి రౌడీ మూకలతో అల్లర్లు, భౌతిక దాడులకు తెగబడడంపై వారు మండిపడ్డారు.

నేరగాళ్లకు చోటు లేదు

నేరసంస్కృతి, నేరగాళ్లకు చంద్రగిరిలో చోటు లేదని, గతంలో ప్రజలు నేరుగా చెప్పారని, గత ఎన్నికల్లోనూ నిరూపించారని ర్యాలీలో పాల్గొన్న అత్యధికులు పేర్కొన్నారు. ఎన్నికల వేళ మళ్లీ చంద్రగిరిలో చిత్తూరు నుంచి కిరాయి రౌడీలను రప్పించి, సాక్షాత్తు ఎమ్మెల్యే కారుపైనే దాడి చేయించారని మండిపడ్డారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసి ఉండే ప్రాంతాల్లో విషసంస్కృతిని చొప్పించవద్దని వేడుకున్నారు. నిత్యం ఆధ్యాత్మిక చింతనతో సాత్వికులైన నియోజకవర్గం ప్రజలను భయపెట్టి, బెదిరించాలనే ప్రయత్నాలను ఇక్కడ ప్రజలు సహించరని పేర్కొన్నారు.

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మద్దతు

ప్రశాంత చంద్రగిరి కోసం వేలాది మంది ప్రజానీకం చేస్తున్న ర్యాలీకి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మద్దతు తెలిపారు. వేలాది మందితో కలిసి కొవ్వొత్తులను చేతబట్టుకుని నడిచారు.





రౌడీ సంస్కృతికి నిరసనగా తిరుచానూరులో చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజానీకం

జోరుగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం





9వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదం సుధాకర్‌రెడ్డి, మహ్మద్‌కాసీమ్, 11వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి

తిరుపతి మంగళం: వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం తిరుపతి నగరంలోని ఆయా వార్డుల పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి 9వ డివిజన్‌లో ఆదం సుధాకర్‌రెడ్డి, మహ్మద్‌కాసీమ్(చోటాబాయ్), 11వ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, 32వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుత్తణి శైలజ, తిరుత్తణి వేణు ఆయా వార్డులలో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, తిరుమల రెడ్డి, దొరైరాజ్, రవిచంద్ర, ఆనంద్, సుధా, దీరజ్, సురేష్ పాల్గొన్నారు.

తిరుపతికి క్రికెట్ ఫీవర్



సిద్ధమవుతున్న భారీ ఎల్ఈడీ స్క్రీన్

తిరుపతి రూరల్: దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరం ఐపీఎల్ ఫీవర్ తిరుపతికి తాకింది. యువతను ఉర్రూతలూగిస్తున్న ఈ సంబరానికి తుమ్మలగుంటలోని కేవీఎస్ క్రీడా మైదానం వేదిక కానుంది. శనివారం, ఆదివారం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లను క్రికెట్ స్టేడియంలో నేరుగా వీక్షించలేని వారికి, స్టేడియంలో కుటుంబ సభ్యులతో ఉన్న ఫీలింగ్ కలిగించేలా ఫ్యాన్ పార్క్ పేరుతో భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. 18 అడుగుల ఎత్తు, 32 అడుగుల వెడల్పుతో ఈ భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆటతోపాటు వినోద కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఫేస్ పెయింటింగ్, బౌన్స్ ట్రాక్, ఫుడ్ కోర్టు, పిల్లలు ఆడుకునేందుకు గేమింగ్ జోన్‌తోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలను అందుబాటులో ఉంచారు.

రెండు రోజులు... నాలుగు మ్యాచ్‌లు

తుమ్మలగుంట కేవీఎస్ క్రీడా మైదానంలో శనివారం , ఆదివారం రెండు రోజులపాటు డబుల్ ధమాకా మ్యాచ్‌లు వీక్షించే అవకాశం ఉంది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఫ్యాన్‌పార్క్‌లోనికి ఉచిత ప్రవేశం ఉంటుంది. రాత్రి 11 గంటల వరకు అంటే మ్యాచ్‌లు పూర్తి అయ్యే వరకు అక్కడ భారీ స్క్రీన్‌పై మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉంటుంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీ కేపిటల్స్–ముంబై ఇండియన్స్, సాయంత్రం 7.30 గంటలకు ఎల్ఎస్‌జీ–రాజస్థాన్ రాయల్స్, ఆదివారం మధ్యాహ్నం గుజరాత్ టైటాన్స్–రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాత్రి చెన్నై సూపర్ కింగ్స్–సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య క్రికెట్ మ్యాచ్‌లను వీక్షించవచ్చు. దేశంలో కేవలం 50 నగరాల్లో మాత్రమే ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని, క్రికెట్ ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని బీసీసీఐ ప్రతినిధి ఇర్ఫాన్ కోరారు.

క్లుప్తంగా

వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



శ్రీకోదండరాముడి పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చక స్వాములు

చంద్రగిరి: శ్రీసీతాసమేత శ్రీరామచంద్రుడి పట్టాభిషేక మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. స్థానికంగా వెలసిన శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శుక్రవారం స్వామి, అమ్మవార్ల పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను ఆలయ ఆవరణలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. అక్కడ దేవేరులను కొలువుదీర్చిన అర్చక స్వాములు పాంచరాత్ర ఆగమోక్తంగా శ్రీకోదండరామస్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున పట్టణంలోని ప్రజలు పాల్గొని, స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజా చైతన్య సమావేశం

తిరుపతి కల్చరల్: తాగుబోతుతనం ఒక ప్రాణాంతక వ్యసనంగా మారి కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో మద్యపాన సమస్యకు పరిష్కారమార్గం చూపుతూ ఈనెల 27, 28వ తేదీలలో రెండు రోజులపాటు ప్రజా చైతన్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్కహాలిక్స్ ఎనానిమస్ సంస్థ నిర్వాహకుడు శివ రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో 27వ తేదీ శనివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే 28న ఆదివారం ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన కార్యక్రమంతోపాటు సంస్థ 12వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యపాన సమస్యతో బాధపడుతున్న వారు, వారి కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కనుల పండువగా ఊంజల్ సేవ

నారాయణవనం: శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం ఊంజల్ సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ ప్రసిద్ధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు జరిగాయి. సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కైంకర్యాలను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామికి, 8 గంటలకు శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవారం అభిషేక పూజలను పూర్తి చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం నిత్యకైంకర్యాల అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పట్టుపీతాంబరాలు, పరిమళభరిత పుష్పమాలికలు, విశేషాభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. అంతర ప్రాకారంలో ఊరేగింపుగా తీసుకు వెళ్లి ఊంజల్ మండపంలో ఉయ్యాలపై కొలువుదీర్చారు.

మాకొద్దు బాబోయ్ ఈ దౌర్జన్యాలు



నిరసన ర్యాలీలో చంద్రగిరి ప్రజానీకానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మద్దతు

- ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రశాంతత కావాలి
- గళమెత్తిన చంద్రగిరి ప్రజానీకం

తిరుపతి రూరల్: నిత్యం వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో...ఆధ్యాత్మికత, ప్రశాంత వాతావరణంతో నిండి ఉండే చారిత్రక చంద్రగిరిలో చిత్తూరు రౌడీయిజం, దౌర్జన్యాలు మాకు వద్దు బాబోయ్... అంటూ చంద్రగిరి ప్రజానీకం నినదించింది. చిత్తూరు రౌడీ సంస్కృతి, దాడులు, దౌర్జన్యాలు వద్దు.. ప్రశాంత ఆధ్యాత్మిక క్షేత్రం చంద్రగిరి ముద్దు అంటూ గళమెత్తారు. చంద్రగిరి నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న చిత్తూరు రౌడీ సంస్కృతి, దాడులకు నిరసనగా శుక్రవారం సాయంత్రం తిరుచానూరులో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా భారీగా ప్రజలు తరలివచ్చారు. తిరుచానూరు బైపాస్ సర్కిల్ నుంచి వేలాది మంది కొవ్వొత్తులను చేత పట్టుకుని ఘంటసాల విగ్రహం వరకు ఈ ర్యాలీ చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రశాంత చంద్రగిరిలో చిత్తూరు నుంచి దిగుమతి చేసుకున్న కిరాయి రౌడీ మూకలతో అల్లర్లు, భౌతిక దాడులకు తెగబడడంపై వారు మండిపడ్డారు. 50 ఏళ్లుగా ఎప్పుడూ ఇలాంటి దౌర్జన్యాల పరిస్థితి లేదని, ఇలాంటి దౌర్జన్యాలు, దాడులు, బెదిరింపులకు చంద్రగిరి నియోజకవర్గంలో చోటు ఉండదని నినదించారు.

నేరగాళ్లకు చోటు లేదు

నేరసంస్కృతి, నేరగాళ్లకు చంద్రగిరి నియోజకవర్గంలో చోటు లేదని, గతంలో ప్రజలు నేరుగా చెప్పారని, గత ఎన్నికల్లోనూ నిరూపించారని ర్యాలీలో పాల్గొన్న అత్యధికులు పేర్కొన్నారు. ఎన్నికల వేళ మళ్లీ చంద్రగిరిలో చిత్తూరు నుంచి కిరాయి రౌడీలను రప్పించి, సాక్షాత్తు ఎమ్మెల్యే కారుపైనే దాడి చేయించారని మండిపడ్డారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసి ఉండే ప్రాంతాల్లో విషసంస్కృతిని చొప్పించవద్దని వేడుకున్నారు. నిత్యం ఆధ్యాత్మిక చింతనతో ఉండే సాత్వికులైన నియోజకవర్గం ప్రజలను భయపెట్టి, బెదిరించేచాలనే ప్రయత్నాలను ఇక్కడ ప్రజలు సహించరని పేర్కొన్నారు.

మద్దతు తెలిపిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రశాంత చంద్రగిరి కోసం వేలాది మంది ప్రజానీకం చేస్తున్న ర్యాలీకి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మద్దతు తెలిపారు. వేలాది మందితో కలిసి కొవ్వొత్తులను చేతబట్టుకుని ఘంటసాల విగ్రహం వరకు నడిచారు. ప్రశాంత చంద్రగిరి భవిష్యత్తు కోసం తాను ఎప్పుడూ అండగా ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు.





తిరుచానూరులో రౌడీ సంస్కృతికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేస్తున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజానీకం

జగనన్న పాలనలోనే మహిళాభ్యున్నతి

- జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకుంటాం

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే మహిళా సంక్షేమం, అభ్యున్నతి లభించిందని టీడీపీ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిన మహిళలు తెలిపారు. తిరుపతి నెహ్రూనగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో 30వ వార్డుకు చెందిన టీడీపీ మహిళా నాయకులు లక్ష్మీదేవి, జ్యోత్స్న, లక్ష్మి, ఉష, సరస్వతమ్మ వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి అభినయ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న అధికారంలో ఉంటేనే మహిళలు మహారాణులుగా జీవించగలరని వారు తెలిపారు. చంద్రబాబు పాలనలో మహిళలను కూలీలుగా మార్చారని, జగనన్న పాలనలో మహిళలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారన్నారు. జగనన్న వంటి గొప్ప నాయకుడినే తిరిగి సీఎంగా గెలిపించుకుంటామని చెప్పారు. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కల్పనాయాదవ్, ఆదిలక్ష్మి, ఇమ్రాన్ బాషా పాల్గొన్నారు.



మహిళలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్

ఆర్టీసీ బస్టాండ్‌లలో మెరుగైన సౌకర్యాలు

తిరుపతి అర్బన్: వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో జిల్లాలోని అన్ని బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలను కల్పించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఆర్‌ఓ ప్లాంట్ వాటర్‌ను అందరికి అందిస్తున్నట్లు వెల్లడించారు. బస్టాండ్‌లో మరమ్మతుల్లో ఉన్న ఫ్యాన్‌లు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.అంతేకాకుండా సీసీ కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. వేసవి నేపథ్యంలో భక్తుల తాకిడి పెరుగుతున్న తరుణంలో చోరీలకు చెక్ పెట్టడం కోసం పటిష్టమైన నిఘా ఉంచామని వెల్లడించారు.

వైఫై డీఎక్స్ ఆవిష్కరణ



వైఫై డీఎక్స్ ఆవిష్కరణలో పాల్గొన్న మహిళా వర్సిటీ వీసీ డి.భారతి

తిరుపతి సిటీ: థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ఏషియన్ పసిఫిక్ ట్రెనింగ్ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉమెన్ ఐసీటీ ఫ్రాంటియర్ ఇన్షియేటివ్ (వైఫై–డీఎక్స్) కార్యక్రమ ప్రారంభోత్సవంలో తిరుపతి మహిళా వర్సిటీ వీసీ డి.భారతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సాధికారతపై అంతర్జాతీయ సంస్థలకు చెందిన నిపుణులు, కన్సల్టెంట్లు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో ప్రధానంగా డిజిటల్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రన్నింగ్ ఎంటర్‌ప్రైజస్‌లో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా బ్యాంకాక్ ప్రతినిధులతో కలసి వీసీ భారతి, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ పి.విజయలక్ష్మి వైఫై డీఎక్స్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై రామీ అకాడమీ విద్యార్థుల ర్యాలీ

తిరుపతి కల్చరల్: కరకంబాడి రోడ్డులోని రామీ అకాడమీ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగర వీధులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రామీ అకాడమీ గెస్ట్‌లైన్ అకౌంట్స్ మేనేజర్ భానుప్రకాష్, జనరల్ మేనేజర్ వంశీ కిరణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక తిరుపతి నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం పచ్చదనం, పరిశుభ్రత, అతిథి దేవోభవ, సేవ్ వాటర్ అనే నినాదాలు చేస్తూ ప్ల కార్డులతో ర్యాలీ చేపట్టారు.

సమాజ అభివృద్ధికి శిక్షకులు అవసరం

తిరుపతి కల్చరల్: దేశానికి నాయకులు ఎంత అవసరమో, అంతకు మించి సమాజ అభివృద్ధికి శిక్షకులు ఎంతో అవసరమని జేసీఐ ఇండియా ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు జరుగనున్న జేసీఐ ఇండియా జోన్ –26 స్పీచ్ క్రాఫ్ట్ 2024ను కార్యక్రమాన్ని శుక్రవారం ఓ ప్రవేటు హోటల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జోన్ అధ్యక్షుడు కె.కృష్ణ భాస్కర్, జీఎల్.మనోహర్, జాతీయ శిక్షకులు జయలక్ష్మి,అనంత కల్యాణి, కేవీఎస్.కార్తీక్, డాక్టర్ లావణ్య, ఎస్.లలిత, మన్విత్, కె.శ్రీదేవి, పురుషోత్తం, టీవీ.చైతన్య, తేజ్, మనోజ విష్ణు, డాక్టర్ పి.నీరజ, డాక్టర్ ఎస్.హరిత పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- అభివృద్ధికి చిరునామాగా తిరుపతి రూరల్
- తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- విజయవంతంగా మన ఊరికి మన మోహిత్ కార్యక్రమం
- పద్మావతీపురం, శ్రీనివాసపురం పంచాయతీలలో జోరుగా ఎన్నికల ప్రచారం..
- అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు
- రెండు పంచాయతీలలో రూ.11.80 కోట్ల అభివృద్ధి పనులు



యువతతోపాటు భారీ మోటార్‌సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: కులం, మతం, రాజకీయ పార్టీ అని చూడకుండా అర్హతే ప్రామాణికంగా సీఎం జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేసినట్లు తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. వివక్ష కారణంగా ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలు లబ్ధి పొందలేదన్న వారు చంద్రగిరి నియోజకవర్గంలోనే లేరని వెల్లడించారు. మన ఊరికి మన మోహిత్ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీపద్మావతీ పురం, శ్రీనివాసపురం పంచాయతీల్లో పర్యటించారు. ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గజ మాలలతో ఘనంగా సత్కరించారు. యువత బైక్ ర్యాలీలో ఉవ్వెత్తున ఎగసిన ఉత్సాహంతో పంచాయతీల్లో పర్యటించారు. యువతకు మద్దతుగా చెవిరెడ్డి మోహిత్రెడ్డి బైక్ నడుపుతూ ముందుకు సాగారు. అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సీఎం జగనన్న 25 సంక్షేమ పథకాల ద్వారా ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. తండ్రి దివంగత మహానేత వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా సీఎం జగన్ నిలుస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే తప్పక సీఎం జగనన్నను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎనలేని సేవ చేశారని పేర్కొన్నారు. ఆయన వారసుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం సీఎం జగనన్న నాకు అవకాశం కల్పించారని తెలిపారు. అందరి ఆప్యాయతలు, ప్రేమానురాగాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలియజేశారు. పద్మావతీ పురంలో 41 అభివృద్ధి పనులు చేపట్టామని, రూ.4.76 కోట్లు ఖర్చు చేశామన్నారు. శ్రీనివాసపురం పంచాయతీలో 72 పనులకు రూ.7.04 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి రాజేంద్ర, ఉప సర్పంచ్ మహి రాజ్యలక్ష్మి, రాజేంద్ర, లోకేశ్వర రెడ్డి, సురేష్ బాబు, అరుణాచలం, ఎంపీటీసీ భార్గవి పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసపురం సర్పంచ్ పద్మావతమ్మ, కృష్ణారెడ్డి, ఆకేపాటి సురేష్‌రెడ్డి, ఫాతిమా, కృష్ణమూర్తి, వసంతమ్మ, ఎల్లయ్య, శారద, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.





ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ప్రచారంలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి

తిరుపతికి క్రికెట్ ఫీవర్

- నేడు, రేపు ఐపీఎల్ ఫ్యాన్‌పార్క్
- తుమ్మలగుంట క్రీడా మైదానంలో భారీ ఏర్పాట్లు
- ఆటతోపాటు వినోద కార్యక్రమాలు
- ప్రవేశం ఉచితం
- విలేకరుల సమావేశంలో బీసీసీఐ ప్రతినిధి ఇర్ఫాన్



ఫ్యాన్ పార్కు ఏర్పాట్ల పరిశీలన

తిరుపతి రూరల్: దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరం ఐపీఎల్ ఫీవర్ తిరుపతికి తాకింది. యువతను ఉర్రూతలూగిస్తున్న ఈ సంబరానికి తుమ్మలగుంటలోని కేవీఎస్ క్రీడా మైదానం వేదిక కానుంది. శనివారం, ఆదివారం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లను క్రికెట్ స్టేడియంలో నేరుగా వీక్షించలేని వారికి, స్టేడియంలో కుటుంబ సభ్యులతో ఉన్న ఫీలింగ్ కలిగించేలా ఫ్యాన్ పార్క్ పేరుతో భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. 18 అడుగుల ఎత్తు, 32 అడుగుల వెడల్పుతో ఈ భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆటతోపాటు వినోద కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఫేస్ పెయింటింగ్, బౌన్స్ ట్రాక్, ఫుడ్ కోర్టు, పిల్లలు ఆడుకునేందుకు గేమింగ్ జోన్‌తోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలను అందుబాటులో ఉంచారు.

తిరుపతికి డబుల్ ధమాకా

రెండు రోజులు... నాలుగు మ్యాచ్‌లు.... తుమ్మలగుంట కేవీఎస్ క్రీడా మైదానంలో శనివారం, ఆదివారం రెండు రోజులపాటు డబుల్ ధమాకా మ్యాచ్‌లువీక్షించే అవకాశం ఉంది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఫ్యాన్ పార్క్‌లోనికి ఉచిత ప్రవేశం ఉంటుంది. రాత్రి 11 గంటల వరకు అంటే మ్యాచ్‌లు పూర్తి అయ్యే వరకు అక్కడ భారీ స్క్రీన్‌పై మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉంటుంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీ కేపిటల్స్–ముంబై ఇండియన్స్, సాయంత్రం 7.30 గంటలకు ఎల్ఎస్‌జీ–రాజస్థాన్ రాయల్స్, ఆదివారం మధ్యాహ్నం గుజరాత్ టైటాన్స్–రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాత్రి చెన్నై సూపర్ కింగ్స్–సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య క్రికెట్ మ్యాచ్‌లను వీక్షించవచ్చు.

అరుదైన అవకాశం

దేశంలో కేవలం 50 నగరాల్లో మాత్రమే ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రసిద్ధ తిరుపతిలో వచ్చిన అవకాశాన్ని క్రికెట్ ప్రేమికులు సద్వినియోగం చేసుకుని, కుటుంబంతో వచ్చి ఎంజాయ్ చేయాలని బీసీసీఐ ప్రతినిధి ఇర్ఫాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం తుమ్మలగుంట కేవీఎస్ క్రీడామైదానంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్యాన్ పార్కులోకి పూర్తిగా ప్రవేశం ఉచితంగా ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ప్రవేశం ఉంటుందని, మధ్యాహ్నం, సాయంత్రం రెండు మ్యాచ్‌లను పూర్తిగా వీక్షించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఫ్యాన్ పార్కు ఏర్పాట్లను ఆయన పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గరల్స్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి మధుకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రణీత్‌స్వరూప్ పాల్గొన్నారు.





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీసీఐ ప్రతినిధి ఇర్ఫాన్, సిద్ధమవుతోన్న భారీ స్క్రీన్



రా...రమ్మంటున్న ఫేస్ పెయింటింగ్ కౌంటర్